జీహెచ్ఎంసీ సర్కిల్ -15 టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా దేవేందర్

ముషీరాబాద్, ఆగస్టు 22 : జీహెచ్ఎంసీ సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా రాంశెట్టి దేవేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సర్కిల్- 15 ఏసీపీగా ఇప్పటి వరకు పనిచేసిన రాఘురాములు సికింద్రాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎల్‌బీనగర్ జోనల్ ఏసీపీగా పనిచేసిన రాంశెట్టి దేవేందర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇండ్ల నిర్మాణల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి సకాలంలో పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు.

కలుషితనీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురు వీధిలో పర్యటిస్తున్న జలమండలి డీజీఎం మోహన్ రాజ్

ముషీరాబాద్, ఆగస్టు 22: అడిక్‌మెట్ డివిజన్ ప్రసన్న ఆంజనేయస్వామి ఎదుట కలుషితనీరు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించనున్నట్లు జలమండలి డీజీఎం మోహన్‌రాజ్ తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం ఆయన బస్తీలో పర్యటించి .. స్థానికంగా నెలకొన్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయుడు, అశోక్, చంటి, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

పార్క్ చేసిన వాహనం మాయం..

కాచిగూడ,ఆగస్టు 22: హోటల్ ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డినగర్ ప్రాంతానికి చెందిన రవి కుమారుడు వేముల వరుణ్ ఈ నెల 8న బర్కత్‌పుర రాఘవేంద్ర హోటల్ ముందు బైక్ (టీఎస్ 11 ఎఫ్ఏ 5016)ను పార్క్ చేసి.. కొద్దిసేపటి తరువాత చూసేసరికి కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల ఆరోగ్యానికి.. 'సయోధ్య'

-మానసిక వ్యాధుల గుర్తింపు, శిక్షణ ప్రారంభంలో ఈస్ట్ జోన్ డీసీపీ డా.బాలస్వామి

సయోధ్య మిత్ర శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈస్ట్ జోన్ డీసీపీ డా.బాలస్వామి

అంబర్‌పేట, ఆగస్టు 22: మానసిక, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సయోధ్య మైత్రీ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ చేయూతనందిస్తున్నదని ఈస్ట్ జోన్ డీసీపీ డా.బాలస్వామి తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్(హెచ్‌సీఎస్‌సీ), ఉస్మానియా యూనివర్సిటీలోని సైకాలజీ విభాగం సహకారంతో సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌అంబర్‌పేటలోని అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో మిత్ర మానసిక వ్యాధుల గుర్తింపు, శిక్షణ, సిఫార్సు, అవగాహన కార్యక్రమాన్ని డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సయోధ్య మిత్ర చేపట్టింది చాలా మంచి కార్యక్రమమన్నారు. ఈ శిక్షణలో యువతుల్లో మానసిక ఆరోగ్య సమస్యల ముందస్తు సంకేతాలను గుర్తించడానికి అంబర్‌పేట నుంచి పోలీసు కానిస్టేబుళ్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితర 100 మంది ఫ్రంట్‌లైన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పొందినవారు మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలను సయోధ్య మైత్రీ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లోని సైకాలజిస్టులు, శిక్షణ పొందిన ఫ్యామిలీ కౌన్సిలర్ల ప్యానెల్‌కు రిఫర్ చేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఫ్యానెల్ వారికి సరైన అవగాహన, చికిత్స వైపు మార్గనిర్దేశం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ సి.శేఖర్‌రెడ్డి, ఓయూ సైకాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ స్వాతి, హెచ్‌సీఎస్‌సీ జాయింట్ సెక్రటరీ గీత గోటి, కార్యదర్శి ప్రశాంత్, సయోధ్య ప్రధాన కార్యదర్శి మృదుల వేములపాటి, ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, బాగ్‌అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డిలతో పాటు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, పోలీసు కానిస్టేబుళ్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఫ్యామిలీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఆగస్టు 22 : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.5.20 లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనులు ప్రారంభం

డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్

ముషీరాబాద్, ఆగస్టు 22: ముషీరాబాద్ డివిజన్, ఫకీర్‌వాడ భారత్ సేవా సమాజ్ పక్క గల్లీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముషీరాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్ నవీన్‌గౌడ్, నాయకులు కంచి ముదిరాజ్, సత్యనారాయణ, గిరి, రాకేశ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ అన్నారు. ఆసిఫ్‌నగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ .. రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకుని.. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు సయ్యద్ ఫయాజ్, మునావర్‌తో పాటు ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం ఆగస్టు 22

క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు పార్టీ శాసనసభా పక్ష నేత,చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఇచ్చిన వినతి పత్రాన్ని గురువారం నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ సెక్రటేరియట్‌లో యువజన ,క్రీడా,సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్‌ను కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మిర్జా మహ్మద్ బేగ్,ఎండీ,ఆగా ముజఫర్, తదితరులు పాల్గొన్నారు. - మెహిదీపట్నం ఆగస్టు 22

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

చేవెళ్లలో చేపట్టిన ధర్నాలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, పార్టీ నేతలు

చిక్కడపల్లి, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ డిమాండ్ చేశారు. రైతులందరికీ రుణమాఫీ కోసం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గురువారం చేవెళ్లలో చేపట్టిన ధర్నాలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయసింహ మాట్లాడుతూ.. ఆగస్టు 15న వరకు ఒకే దఫాలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ హామీ బూటకమని తేలిందన్నారు. 42 లక్షల రైతుల్లో 22 లక్షల మందికే ఇచ్చారని మండిపడ్డారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగ్గిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు సరఫరా కాకుండా చూడండి

జలమండలి అధికారులకు సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, ఆగస్టు 22 : అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కలుషిత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గత కొన్ని రోజులుగా ప్రేమ్‌నగర్‌లో కలుషిత మంచి నీరు సరఫరా అవుతుందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆయన జలమండలి అధికారులతో సమస్యను పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు.

రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

మాట్లాడుతున్న జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, ఆగస్టు 22: తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించకుండా ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం అభినందన్ హోటల్‌లో బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. కులగణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, ఉదయ్‌నేత, సురేశ్, జయంతి పాల్గొన్నారు.

కళలను భావితరాలకు అందజేయాలి

సత్కార గ్రహీతలతో వక్తలు

రవీంద్రభారతి,ఆగస్టు 22: కళలను భావితరాలకు అందజేయాలని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వరంగల్ ఈవీ శ్రీనివాస్, ప్రముఖ సినీ నిర్మాత జీవీ నాయుడు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, స్వర మహతి కలాపరిషత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతీయ స్థాయి వివిధ కళల పోటీలు సృజనోత్సవం-2024 అవార్డు ఉత్సవాలను రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి పోటీల్లో గెలుపొందిన 200 మంది కళాకారులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కళల ద్వారా జాతీయ సమైక్యతను పెంపొందించే విధానాలను, విశిష్టతను తెలియజేస్తున్నామన్నారు. స్వరమహతి కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ బంధనపూడి ఆదిత్య కిరణ్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిసంప్రదాయ కళలను భావితరాలకు అందిస్తూ ..ఇలాంటి కార్యక్రమం జయప్రదం కావడానికి కారణమైన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ జాతీయ పోటీలు ప్రతి సంవత్సరం జరుగుతాయని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ప్రతిష్టాత్మకమైన ఈ పండుగలో సేవా విభాగంలో సేవారత్న అవార్డును శ్రీ ఈవీ శ్రీనివాస్ రావు, డాక్టర్ మంజుల అనగాని, నృత్య రత్న అవార్డును ప్రముఖ పేరిణి నర్తకులు బి.శ్రీనివాస్‌రావు, అరవ అంజనేయులు, లలిత నృత్య కళానికేతన్ రాజమహేంద్రవరం, సంగీత విభాగంలో సంగీత రత్న అవార్డును శ్రీ కేశవదాసుకు అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ, టోలీచౌకిలకు చెందిన లబ్ధిదారులు సయ్యద్ రబ్బానీ, రియాజ్ అహ్మద్ ఖాన్‌లకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 48 వేల 60 రూపాయల చెక్‌లను గురువారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ టోలీచౌకిలోని కార్యాలయంలో అందించారు. - మెహిదీపట్నం

గోల్నాక డివిజన్‌కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3.60లక్షల విలువగల చెక్కులను గురువారం గోల్నాక కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ - గోల్నాక, ఆగస్టు 22

బీజేవైఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కుషాల్ గౌడ్

ముషీరాబాద్ డివిజన్‌కు చెందిన ఎం. కుషాల్‌గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన.. ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌ను కలిసి సత్కరించారు. పార్టీ పటిష్టత కోసం అంతా కలిసి కట్టుగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరారు. - ముషీరాబాద్, ఆగస్టు 22

మాసబ్‌ట్యాంక్‌లో అక్రమ నిర్మాణం కూల్చివేత

మాసబ్‌ట్యాంక్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు,సిబ్బంది

మెహిదీపట్నం ఆగస్టు 22: ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం భవనాల నిర్మాణాల అనుమతులు తీసుకుని చేపట్టాలని, లేకపోతే కూల్చివేతలు చేపడుతామని జీహెచ్ఎంసీ సర్కిల్ -12 టౌన్‌ప్లానింగ్ ఏసీపీ కృష్ణమూర్తి అన్నారు. నాంపల్లి నియోజకవర్గం మాసబ్‌ట్యాంక్‌లో అక్రమంగా నిర్మిస్తున్న భవనంలో 4,5 అంతస్తులను జీహెచ్ఎంసీ సర్కిల్ -12 టౌన్‌ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు. ఏసీపీ కృష్ణమూర్తి పర్యవేక్షణలో సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు, చైన్‌మెన్లు నర్సింగ్, మోహన్‌లు సిబ్బందితో కూల్చివేతలు చేపట్టారు. మాసబ్‌ట్యాంక్‌లో 3 అంతస్తులకు అనుమతులు తీసుకుని 4,5 అంతస్తులను అక్రమంగా నిర్మించారని అధికారులు తెలిపారు.

సన్మానం: ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నర్సయ్యను గురువారం నల్లకుంట డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు కలిసి శాలువాతో సన్మానించారు. అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. - కాచిగూడ/అంబర్‌పేట

ఎంసీఏ పరీక్ష తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని ఎంసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎంసీఏ (సీబీసీఎస్) (రెండేళ్ల కోర్సు) రెండు, నాలుగో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 30 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూడాలన్నారు.

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

రథోత్సవంలో పాల్గొన్న దిడ్డి రాంబాబు, సూర్య చంద్రశేఖరశర్మ, మహిళలు, భక్తులు

ఆసిఫ్‌నగర్ దాయిబాగ్ హనుమాన్ బాలాజీ ఆలయంలో వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కాచిగూడ,ఆగస్టు 22 : కాచిగూడ లింగంపల్లిలోని శ్రీ రాఘవేంద్ర బృందావన సమితి ఆధ్వర్యంలో, బర్కత్‌పురలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో కొనసాగుతున్న కలియుగ గురువు రఘవేంద్రస్వామి 353వ ఆరాధనోత్సవాలు గురువారం ముగిశాయి. ఇందులో భాగంగా ఉడిపి పలిమారు మఠం శ్రీ విద్యాధీశతీర్థస్వామి ఆరాధనోత్సవాలకు హాజరై భక్తులకు మహాభారత ప్రవచనాలు బోధించి, ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. వేలాది భక్తుల మధ్య మహా రథోత్సవాన్ని మహిళల భజనలు, నృత్యాలతో కనుల పండుగగా నిర్వహించారు. ఈ ఆరాధనోత్సవాల్లో అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి బీపీ రఘవేంద్రరావు, మేనేజర్ నర్సింహాచార్, అనంతమూర్తి, వెంకటేశ్‌అడిగ, చంద్రశేఖర్, మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, మఠం మేనేజర్ సూర్య చంద్రశేఖర శర్మ, రాజ్‌కుమార్‌విగ్ పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామివారి కల్యాణం

మెహిదీపట్నం ఆగస్టు 22: ఆసిఫ్‌నగర్ డివిజన్, దాయిబాగ్ హనుమాన్ బాలాజీ ఆలయం 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం, మల్లేపల్లి, రెడ్‌హిల్స్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు దాయిబాగ్, శంకర్‌నగర్ వీధుల్లో భక్తి,శ్రద్ధలతో జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్ని లక్ష్మీనారాయణ, కోఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్ అగర్వాల్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ సత్యంచారి, ట్రస్ట్ కార్యదర్శి రమేశ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్, సహాయకార్యదర్శి శ్రీనివాస్, బ్రహ్మోత్సవ కమిటీ అధ్యక్షుడు గొరిగె శ్రీనివాస్, కార్యదర్శి పవన్, తదితరులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన కొత్త ఓటర్లను చేర్పించండి

రాజకీయ పార్టీల నాయకులతో డీసీ సమావేశం

అన్ని రాజకీయ పార్టీలతో సమావేశమైన డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, ఆగస్టు 22 : ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా 18 ఏండ్లు నిండిన కొత్త ఓటర్లను చేర్పించాలని, ఓటరు జాబితాలో ఉన్న తప్పొప్పుల సవరణకు సహకరించాలని జీహెచ్ఎంసీ అంబర్‌పేట నియోజకవర్గం డీసీ, అసిస్టెంట్ ఎన్నికల అధికారి మారుతీ దివాకర్ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరి రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ప్రతి ఇంటికి తిరిగి చిరునామా మారిన వారి పేర్లను, చనిపోయిన వారి పేర్లను చుట్టుపక్కల ఉన్న వారితో మాట్లాడి ఓటరు జాబితాలో నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. అలాగే ఎవరైనా అడ్రస్ మారినా వారు ప్రస్తుతం ఉంటున్న చిరునామాలో ఓటరు నామోదు చేసుకోవచ్చన్నారు. పేర్లు తప్పుగా ఉన్నా అంటే లాజికల్ ఎర్రర్‌ను కూడా సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు. బస్తీలు, కాలనీల్లో నాయకుల దృష్టికి ఈ విషయాలు వస్తే తమకు చెబితే వాటిని ఓటరు జాబితాలో సరి చేస్తామని సూచించారు. ఇందుకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో సుమిత్రతో పాటు వివిధ పార్టీల నాయకులు ఇ.అజయ్‌కుమార్, ఫరీద్, హమీద్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో

రోగి సహాయకులకు అన్నదానం

సంఘం క్రీడా కార్యదర్శి శంకర్, సభ్యులు లక్ష్మీప్రసాద్, మోయినుద్దీన్, హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్

అన్ని దానాల్లో కంటే విలువైన దానం అన్నదానమని టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అన్నా రు. ఈ మేరకు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో గురువారం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో సుమారు 650 మంది పేద రోగి సహాయకులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

అన్నదాన కార్యక్రమంలో వడ్డిస్తున్న రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

చిక్కడపల్లి, ఆగస్టు 22 : సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ పీఆర్ఓ రమణ, అతని కుమారుడు సాయి రితీష్ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత మధుమేహం పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. జి.రమణ గత 30 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి జనార్దన్ రెడ్డి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఈవో మాచర్ల దేవనాథం, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎన్ఎన్ మూర్తి, లయన్ రఘు, పీవీ సాయి, రామచంద్రరావు, జి.రత్నాకర్, యమున, కల్పన, నరసింహరావు, విజయదుర్గ, సతీశ్, సాయికుమార్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

బాలనర్సమ్మ (ఫైల్)

కాచిగూడ, ఆగస్టు 22: ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం .. తిలక్‌నగర్‌లోని న్యూ ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన రామస్వామి భార్య పి.బాలనర్సమ్మ (76) కిరాయిదారులతో గొడవపడి వాళ్లను ఖాళీ చేపిస్తావా, ఇంట్లోంచి నేనే వెళ్లిపోవాలా అంటూ ఆవేశంతో కొడుకుతో గొడవపడి బుధవారం ఉదయం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. మొత్తం గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో వృద్ధురాలి కొడుకు గణేశ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో బాలిక ..

అంబిక(ఫైల్)

ఓ బాలిక అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ వివరాల ప్రకారం.. కృష్ణానగర్‌కు చెందిన అబిద్‌ఖాన్ కూతురు పి.అంబిక(15) బుధవారం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానికంగా గాలించినా, బంధువుల ఇండ్లలో ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.